# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

మంగళవారం 06 మే 2025


## పేదరిక నిర్మూలనకు అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**రాయచోటి మే 5 ప్రభాతవార్త :**



ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించి పేదరికం లేని సమాజాన్ని నిర్మించేందుకు విశేష కృషి చేయడం జరుగుతుందని మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం చిన్నమండెం మండలం బోరెడ్డిగారిపల్లెలోని తమ నివాసం నందు మంత్రి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో పేదలకు సంక్షేమ పథకాలు అందక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారిని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిజమైన పేదలను గుర్తించి వారందరికీ సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు. త్వరలో అర్హులకు నూతన పెన్షన్లు, ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందించే పథకాలను పేదలందరూ సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి చెందాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను మంత్రివర్యులు స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి అక్కడికక్కడే సమస్యలు పరిష్కరించడం జరిగింది.

### ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రజల

## సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలి

**రాయచోటి, మే 05 ప్రభాత వార్త**



ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లా సంయుక్త కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మధుసూదనరావు, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, ఎస్డిసి రాఘవేంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### రైతులు లాభాల బాటలో నడిచేలా

# ప్రణాళికలు రూపొందించాలి







**కడప, మే,5, ప్రభాతవార్త:**

వ్యవసాయ రంగంలో రైతులు లాభాల బాటలో నడిచేలా ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. వ్యవసాయ శాస్త్రవేత్తలు, విస్తరణ అధికారులకు సూచించారు. సోమవారం ఊటుకూరు వ్యవసాయ పరిశోధనా కేంద్రం ఆవరణలో ఆచార్య ఎన్.జి.రంగా విశ్వవిద్యాలయం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, తిరుపతి వారి ఆధ్వర్యంలో.. రెండు రోజుల దక్షిణ మండల వ్యవసాయ పరిశోధన విస్తరణ సలహా మండలి సమీక్షా సమావేశం ప్రారంభమైంది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరితో పాటు ఆచార్య ఎన్.జి.రంగా విశ్వవిద్యాలయం గుంటూరు లామ్ పరిశోధన సంచాలకులు డా. పి.వి. సత్యనారాయణ, విస్తరణ సంచాలకులు డా. జి. శివనారాయణ, తిరుపతి ఆర్.ఏ.ఆర్.ఎస్. (సౌత్ జోన్) పరిశోధన సహాయ సంచాలకులు డా. వి.సుమతి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతుల తలసరి ఆదాయాన్ని పెంపొందించడంతో పాటు, వారి జీవన ఆర్థిక స్థితిని మెరుగు పరచడం కోసం ప్రతి వ్యవసాయ శాస్త్రవేత్త, అధికారి, రైతు సశ్రేయోభిలాషులు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. గత 20 ఏళ్లుగా శాస్త్రీయబద్ధంగా సిద్ధాంత పరంగా.. సూచించిన సూచనలే రైతులు అనుసరించేవారన్నారు. కానీ ప్రస్తుతం రైతులే క్షేత్రస్థాయిలో శాస్త్రవేత్తలుగా ఎదుగుతున్నారంటే గర్వించదగ్గ విషయం అన్నారు. కావున వ్యవసాయ శాస్త్రవేత్తలుగా రైతులకు కావాల్సిన నిజమైన శాస్త్రీయ పద్ధతులను అందజేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో రైతులకు ఎదురయ్యే నిజమైన సమస్యను గుర్తించినపుడే రైతులకు సంపూర్తి స్థాయిలో సహకారం అందించిన వారు అవుతారన్నారు. పరిశోధన ప్రాణాళికలో పారదర్శకత, నిజాయితీ లేకపోతే.. కొన్ని రకాల సంప్రదాయ, వారసత్వ పంటలుగా పేరొందిన పంట రకాలను మన ప్రాంత రైతులు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. వాతావరణ మార్పులకు, మన ప్రాంత భూమి స్వరూపానికి అనుగుణంగా పంటల పరిశోధన జరగాలన్నారు. ప్రస్తుతం మైక్రో ఇరిగేషన్ కల్చర్ వ్యవసాయ రంగాన్నే పూర్తి స్థాయిలో మార్చి వేసిందన్నారు. సాగునీటి వ్యవస్థలో కూడా విస్తృతమైన, ఉపయోగకరమైన, అనుకులపైన పద్ధతులను అనుసరించేలా కొత్త పద్ధతులను వెతకాలన్నారు. పరిశోధన అనేది కేవలం తాత్కాలిక లాభాల కోసం జరగకూడదని సాగుబడికి, దిగిబడికి, మార్కెటింగ్ కు అనువైన లాభదాయకమైన, మెకనైజేషన్ తోకూడిన నాణ్యమైన పద్ధతులను సూపొందించాలన్నారు. శాస్త్రవేత్తలు చేసిన పరిశోధనలను.. రైతులకు ప్రజలకు సీజన్ల వారీగా విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. శాస్త్రీయ పద్ధతులను ప్రజలకు చేరవేయడంలో అందుబాటులో ఉన్న అన్ని రకాల కమ్యూనికేషన్ సాధనాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తోందన్నారు గ్రామాల వారీగా వ్యవసాయ పరిశోధకులు.. రైతు సేవా కేంద్రాలలో వ్యవసాయ సహాయకులు సీజన్ వారీగా ఆయా ప్రాంతాల్లో పండించే పంటలు, వాటికి ఆశించే చీడపీడలు, తెగుళ్ల నివారణ, ఆయా పైర్లకు అందాల్సిన పోషక విలువలు, ఎరువుల వాడకం మొదలైన ప్రక్రియల నిర్వహణపై.. ముందస్తుగా రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పరిశోధన సంచాలకులు డా. పి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ రానున్న సంవత్సరంలో వ్యవసాయ పంటల సాగు ప్రాణాళికను సమర్థవంతంగా రూపొందించి. రైతులకు లాభదాయకమైన పంటలను ఎంపిక చేయాలని శాస్త్రవేత్తలు, రైతు శాస్త్రవేత్తలను కోరాను. విస్తరణ సంచాలకులు డా. జి. శివనారాయణ మాట్లాడుతూ.. సాగుకు ఆమోదయోగ్యమైన భూములు దక్షిణ మండల వ్యవసాయ ప్రాంత పరిధిలో 30 మాత్రమే ఉన్నాయని.. ఆ శాతాన్ని మూడింతలు పెంపొందించేందుకు రైతులను ప్రోత్సహిస్తూ లాభదాయకమైన పంటల వంగడాలను సాగులోకి తీసుకు వచ్చేనెదుకు వ్యవసాయ అనుబంధ శాఖల శాస్త్రవేత్తలు, విస్తరణ అధికారులు కృషి చేయాలన్నారు. రాస్ పరిశోధన సహాయ సంచాలకులు డా. వి. సుమతి మాట్లాడుతూ... దక్షిణ మండలము, జిల్లాల విభజన తరువాత తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, వై.యస్.ఆర్ కడప, ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు మొదలైన ఐదు జిల్లాలుగా ఏర్పాటు కావడం జరిగిందన్నారు. దక్షిణ మండలంలో ఖరీఫ్ కాలంలో 3,14,715 హెక్టార్ల సాధారణ విస్తీర్ణంకు గాను 2,28,688 హెక్టార్లలో (73 శాతం) వివిధ వ్యవసాయ పంటలు సాగుబడి చేయగా రబీలో 4,99,984 హెక్టార్లకు గాను 3,82,470 హెక్టార్లలో (76 శాతం) వివిధ పంటలు సాగు చేయడమైనదన్నారు. అంతేకాక దక్షిణ మండల ప్రాంతీయ పరిశోధనా కేంద్రం పరిధిలో గత ఏడాదిలో వ్యవసాయ సాగుబడిలో సాధించిన పరిశోధన, విస్తరణ ప్రగతిపై పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా వివరించారు. అనంతరం దక్షిణ మండల వ్యవసాయ పరిశోధనా కేంద్రం పరిధిలో శాస్త్రవేత్తలు ప్రచురించిన పలు రకాల ప్రచురణ పుస్తకాలను జిల్లా కలెక్టర్ సంబంధిత శాస్త్రవేత్తలు, సంచాలకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి సుభాషిణి, పశుసంవర్ధక శాఖ జెడి డా. శారదమ్మ, మైనర్ ఇరిగేషన్ అధికారులు, దక్షిణ మండల జిల్లాల వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తాళాలు వేసిన ఇళ్లే లక్ష్యం

- దొంగతనాలకు పాల్పడిన నలుగురు అంతర్‌రాష్ట్ర దొంగలు అరెస్ట్
- రూ.20లక్షలు విలువైన 23.4 తులాల చోరీ సొత్తు రికవరీ
- కారు, సెల్‌ఫోన్లు స్వాధీనం



**ప్రొద్దుటూరు క్రైం, మే 5, ప్రభాతవార్త:**

పట్టణంలోని నరాల బాలిరెడ్డి కాలనీలో దొంగతనానికి పాల్పడిన కర్ణాటక రాష్ట్రానికి చెందిన నలుగురు అంతర్‌రాష్ట్ర దొంగలను అరెస్టు చేసినట్లు డీఎస్పీ పి.భావన విలేకరుల సమావేశంలో సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఖాజారఫీక్, సయ్యద్ అక్బర్, ఆర్మాన్ ఇర్ఫాన్ షేక్, మెహబూబ్ ఇబ్రహీంలు తాళాలు వేసిన ఇళ్లే లక్ష్యంగా చేసుకొని దొంగతనాలకు పాల్పడేవారన్నారు. గత నెల 16వ తేదీన నరాల బాలిరెడ్డి కాలనీలో జరిగిన దొంగతనాలపై బాదితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి తమ సిబ్బందితో గాలింపు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. సోమవారం ఉదయం 11.30 గంటలకు పై నిందితులు జమ్మమడుగు రోడ్డు, తిమ్మయ్యకాలనీలోని జమ్ములమ్మ గుడి వద్ద అనుమానాస్పదంగా ఉన్న నలుగురు దొంగలను గుర్తించి అరెస్టు చేసి మధ్యవర్తుల సమక్షంలో విచారించి వారి వద్ద నుంచి రూ.23.4 తులాలు చోరీ సొమ్ము, స్వాధీనం చేసుకున్నామన్నారు. ముద్దాయిలను అరెస్టు చేయడంలో కీలకపాత్ర పోషించిన సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## చోరీలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**పీలేరు మే 5 ప్రభాతవార్త:**



చోరీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి వేసవి దృష్ట్యా చోరీలు జరగకుండా ఉండాలంటే ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిందేనని సీఐ యుగంధర్ అన్నారు .సోమవారం ఆయన పీలేరులో విలేకరులతో మాట్లాడుతూ వేసవిలో సొంత ఊర్లకు బంధువుల ఇంటికి వెళ్లే సమయంలో ఇంటికి తాళాలు వేసి వెళ్లకుండా పోలీసులకు సమాచారం ఇస్తే ఆ ప్రాంతంలో ముమ్మర గస్తీ ఏర్పాటు చేస్తామని తద్వారా తాళాలు వేసిన ఇండ్లలో చోరీలు జరగకుండా ఉంటాయని సిఐ తెలిపారు .ద్విచక్ర వాహనాల్లో నగదును తీసుకెళ్లడం రోడ్ల వెంట నిర్లక్ష్యంగా పార్కింగ్ చేయడం రాత్రి వేళల్లో ఇండ్ల వద్ద ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేసి నిద్రపోవడం చోరీలకు రాచబాట వేసినట్టేనని సిఐ అన్నారు. ఇదే సమయంలో అప్రమత్తంగా ఉంటే చోరీలు జరగవని సిఐ సూచించారు . ప్రతి ఒక్కరూ వారి వారి అవసరాన్ని బట్టి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఏర్పాటు చేసుకోలేని వారు పోలీసులకు సమాచారం ఇస్తే చోరీలు నిలువరించడానికి అవకాశం ఉంటుందన్నారు . కొత్త వ్యక్తులు వీధుల్లో సంచరించినట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చి సహకరించాలని సిఐ పిలుపునిచ్చారు. ప్రజల సహకారంతోనే చోరీలకు అడ్డుకట్టు వేస్తామని సూచించారు

### సమస్యల పరిష్కారం కోరుతూ

## తహశీల్దారుకు వినతి పత్రం

**పీలేరు మే 5 ప్రభాతవార్త :**

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కోరుతూ నాయకులు పీలేరు తహశీల్దారుకు వినతి పత్రం సమర్పించారు. ఎన్ఎంయు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తమ నిరసన కార్యక్రమాల్లో భాగంగా సోమవారం మండల తహశీల్దారు భీమేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. రిజనల్ కార్యదర్శి పిఎస్ఎం రాజు ఆధ్వర్యంలో సోమవారం వారు పీలేరు తహశీల్దారును స్థానిక కార్యాలయంలో కలిసి తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి నివేదించాలని విజ్ఞప్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రిజనల్ సహాయ కార్యదర్శి టి. మధుసూదన్, బి.ఆర్.బి నాయక్, పీలేరు డిపో అధ్యక్ష, కార్యదర్శులు సివి రమణ, జి. ఆదినారాయణ, ఉపాధ్యక్షులు పి. మహేశ్వర, సహాయ కార్యదర్శులు ప్రతాప్, శ్రీరాములు, శివశంకర్, నాగరాజ, తదితరులు పాల్గొన్నారు.



పీలేరు తహశీల్దారుకు వినతిపత్రం ఇస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు

## మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఐసిడిఎస్ పిడి ఉమాదేవి

**రాయచోటి, మే 5ప్రభాత వార్త**



మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని సోమవారం స్టేట్ గెస్ట్ హౌస్ నందు ఐసిడిఎస్ పిడి ఉమాదేవి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రక్తహీనత లోపం ఉన్న గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యేక దృష్టి పెట్టి వారికి సరైన పోషకాహారం అందించి రక్తహీనత నివారణకు కృషి చేయాలన్నారు. గర్భిణీలు, బాలింతలు అనీమియా బారిన పడకుండా ఉండేందుకు, క్రమం తప్పకుండా పౌష్టికాహారం ఇవ్వాలన్నారు. చిన్నపిల్లలలో బరువు తక్కువ ఉండడం, ఎదుగుదల లోపం వంటి సమస్యలకు ప్రతి అంగన్వాడీ కేంద్రంలో నాణ్యమైన పౌష్టికాహారం అందించాలన్నారు.

## న్యాయ విజ్ఞాన సదస్సు

**కడప లీగల్, మే 5, ప్రభాతవార్త:**





ఏపీ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి డా.సి.యామిని, సీనియర్ సివిల్ జడ్జీ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ ఎస్.బాబాఫక్రుద్దీన్ సూచనల మేరకు అసంఘటిత కార్మికులకు అవగాహన కార్యక్రమాల సందర్భంగా కడప నగరం ఇండస్ట్రియల్ ఎస్టేట్ నందు వ్యవసాయ కార్మికులకు, మత్స్యకార్మికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్టపరమైన సహాయం, ఆస్తి వివాదాలు, బాల కార్మికులకు, ఉద్యోగి-యజమాని సమస్యలు, ఈ-శ్రమ కార్డుల పట్ల అవగాహన పెంచుకోవాలి. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అసంఘటిత కార్మికుల/ వ్యవసాయ కార్మికుల యొక్క సమస్యలను గుర్తించడం వారికి తగు న్యాయ సహాయం అందించడం, ఉచిత న్యాయ సహాయం, లీగల్ సర్వీసెస్ హెల్ప్‌లైన్ నెంబర్ 15100 మొదలకు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ అధికారి శ్రీనివాసులు, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు మనోహర్, ప్రవీణ్‌కుమార్, పారా లీగల్ వాలంటరీ దశరథ రామిరెడ్డి, పారిశ్రామిక కార్మికులు, వలస కార్మికులు, అసంఘటిత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్ర స్వామి ఆలయంలో భక్తులకు అన్నదానం

**చాపాడు, మే 5 ప్రభాతవార్త :**



మండల పరిధిలోని అల్లాడుపల్లె శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ పివి నారాయణ యాదవ్ పేర్కొన్నారు సోమవారం శ్రీ భద్రకాళి మాత, సమేత శ్రీ వీరభద్ర స్వామి అన్నదాన సత్రంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ప్రతి సోమవారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి దాతలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పివి నారాయణ యాదవ్, ఈవో కె శ్రీనివాసులు, టిడిపి యువ నేత గుత్తి వీరనారాయణ యాదవ్, మాజీ చైర్మన్ వీరారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు గోసుల వీరారెడ్డి, ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు,

## నాణ్యమైన పరిష్కారం చూపాలి



**కడప, మే,5, ప్రభాతవార్త: :**

ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సభ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్)లో జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారినే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.

## వైసిపి నాయకులు నాగిరెడ్డి మృతి బాధాకరం

**బద్వేల్ అర్బన్ ఏప్రిల్ 05 : ప్రభాతవార్త :**



బద్వేల్ మండల పరిధిలోని చింతపుతాయపల్లికి చెందిన సీనియర్ వైఎస్సార్సీపీ నాయకులు కేశవరెడ్డి సోదరుడు నాగిరెడ్డి సోమవారం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది, విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి మండల అధ్యక్షులు బోడపాడు రామసుబ్బారెడ్డి మృతి చెందిన నాగిరెడ్డి భౌతిక ఆయనకి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను వారు ఓదార్చారు, అనంతరం మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీలో నాగిరెడ్డి ఎంతో పార్టీ బలోపేతానికి వారు కృషి చేశారని వారి మృతి పార్టీకి చేరని లోటు అన్నారు మంచితనానికి మారిపోయారుగా ఉంటూ పలువురు కార్యకర్తలకు అండగా ఉండి వారు అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకరమని ఆయన సేవలను వారు కొనియాడుతూ ఆయన భౌతికానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు, ఈకార్యక్రమంలో రోసిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి బూతుకన్వీనర్ జయరాంరెడ్డితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# వైభవంగా ప్రారంభమైన వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు





**బద్వేలు అర్బన్, మే 5 (ప్రభాతవార్త):**

శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి జయంతిని పురస్కరించుకుని ముందస్తుగా సోమవారం పట్టణంలోని శ్రీ వాసవికన్యకా పరమేశ్వరి అమ్మవారికి తెల్లవారుజామునుంచే వివిధ రకాల ప్రత్యేక పూజలను ఆలయ పూజారి సుబ్రమణ్య శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. వాసవిమాత జయంతి వేడుకలలో భాగంగా అమ్మవారికి వివిధ రకాల ప్రత్యేక పూలతో చేపట్టిన అలంకారం పలువురి భక్తులను ఆకట్టుకుంది. ఈ సందర్బంగా ఆర్యవైశ్యవర్తక సంఘం అధ్యక్షులు కేవి.సుబ్బారావు, సెక్రటరి కొలిశెట్టి నాగరాజులు మాట్లాడుతూ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతిని పురస్కరించుకుని సోమవారం వివిధ కార్యక్రమాలతో పాటు ముత్యాల చీరతో వాసవిమాతాకు అలంకరణ, అలాగే ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు దేవతిలలిత, కొండపల్లి దేవి, మాజీ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మిల ఆధ్వర్యంలో సుమారు 15 మంది మహిళల చేతుల మీదుగా సాంప్రదాయబద్దంగా వడిబియ్యం వల్లింపు నిర్వహించారు. అలాగే ఉభయదాతలకు వాసవిమాత సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాలను అందజేశారు. మూడు రోజుల పాటు వాసవి జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించడం జరుగుతుందని కావున బద్వేలు ప్రాంత ఆర్యవైశ్యులందరూ పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పబ్బతి చక్రపాణి,సముద్రాల వెంకటేశ్వర్లు, పుల్లయ్య, మాలేపాటి సురేష్, కొలిశెట్టి మధు, జొన్నలగడ్డ సుధాకర్, చాటకొండు వెంకటసుబ్బయ్య, మడియాల సుబ్బయ్యతో పాటు పలువురు కమిటి సభ్యులు, ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

## వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటించాలి

**రాజుపాళెం, మే 05, ప్రభాతవార్త.**



వాహదారులు ప్రతి ఒక్కరు రహదారి భద్రత నియమావళి పాటించాలని ఎస్.ఐ. కత్తివెంకటరమణ తెలిపారు. మండల కేంద్రంలోని ప్రదాన రహదారిలో సోమవారం ఎస్ఐ కత్తి వెంకటరమణ తన పోలీసు సిబ్బందితో కలిసి వాహనదారులను తనిఖీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మోటారు వెహికల్ నడుపునపుడు తప్పకుండా హెల్మెట్ వాడాలని, భీమా కల్గి ఉండాలని,వాహనం దృవపత్రాలు,డ్రైవింగ్ లైసెన్స్ దగ్గర ఉంచుకోవాలని, మద్యం సేవించి వాహనం నడుపుట నేరమని ఆయన తెలిపారు. కార్లు ఇతర వాహదారులను క్షుణ్ణనంగా పరిశలీంచారు. రహదారి నియమావళిని అతిక్రమించినవారికి జరిమాన విధించారు.

## వేసవి విజ్ఞాన శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

**చాపాడు. మే 5. ప్రభాతవార్త**




వేసవి విజ్ఞాన శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అధికారి జొన్నవరం శివశంకర్ రెడ్డి తెలిపారు. విజ్ఞాన శిబిరాలలో భాగంగా సోమవారం ఏడవ రోజు ఎస్వీ యూనివర్సిటీ గోల్డ్ మెడలిస్ట్ వెంకట వరప్రసాద్ రెడ్డి విద్యార్థిని విద్యార్థులకు జనరల్ నాలెడ్జి తో పాటు, పలు ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీ భవనానికి, స్థలం మంజూరుకు మంత్రి కి వినతి

**రాయచోటి మే5 ప్రభాత వార్త**



జిల్లా రాయచోటీ స్టేట్ గెస్ట్ హౌస్ నందు రవాణా యువజన మరియు క్రీడా శాఖ మంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని అన్నమయ్య జిల్లాలోని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షురాలు డి పద్మ యాదవ్ మరియు సంఘ నాయకులు కలిసి రాయచోటి నందు బీసీ సంఘానికి, బిసి భవనం నిర్మించాలని అందువలన బీసీల అభివృద్ధి మరియు బీసీల సమావేశాలు ఏర్పాటు చేయుటకు, జరుగుటకు వినతి పత్రము సమర్పించినారు .ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం గౌరవఅధ్యక్షులు పివి రమణ, గౌరవ అధ్యక్షురాలు ఎం రమ ,వర్కింగ్ ప్రెసిడెంట్ టీవి రమణ ,సెక్రటరీ బి సాంబశివ ,జాయింట్ సెక్రెటరీ పి జయరాం,మరియు వైస్ యూత్ ప్రెసిడెంట్ రామాంజనేయులు పాల్గొన్నారు.

## శివాలయం ప్రహరీ గోడ నిర్మాణానికి విరాళం..

**సుండుపల్లి, మే05, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని ముడుంపాడు గ్రామం కురవపల్లె నివాసి దేవపట్ల సుబ్బారెడ్డి కుమారుడు సతీష్ కుమార్ రెడ్డి అమెరికా. తొగురుపల్లి బహుదానది ఒడ్డున వెలసిన శివాలయం ప్రహరీ గోడ నిర్మాణానికి మూడు విడతలుగా 3 లక్షల 6 వేలు 648 రూపాయలు విరాళంగా అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ మొత్తాన్ని ఆలయ డెవలప్మెంట్ కమిటీ అకౌంట్లో జమ చేయడం జరిగిందన్నార కమిటీ సభ్యులు తెలియజేశారు.

# వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి

**బద్వేలు అర్బన్, మే 5,ప్రభాతవార్త :**

వాహనాలు తోలే ప్రతి ఒక్కరూ సీటుబెల్టు, హెల్మెట్ ధరించి వాహనాలు తోలాలని అర్బన్ ఎస్ఐ సత్యనారాయణ అన్నారు. సోమవారం సాయంత్రం పలువురు పోలీసు సిబ్బందితో కలిసి ప్రధాన రహదారాలలో వాహనాల తనిఖీ చేశారు.రోజురోజుకు పెరుగుతున్న జనాభాకు అనుకూలంగా ట్రాఫిక్ రద్దీ అధికమైందని వాహనదారులు రోడ్లపైన ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలిపి ట్రాఫిక్ అంతరాయానికి గురైతే అలాంటి వారిపై చర్యలు చేపడతామన్నారు.ముఖ్యంగా వాహనాలు తోలే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్, వాహనానికి సంబంధించిన ఇన్సూరెన్స్, పొల్యూషన్ మరియు రికార్డులను ఖచ్చితంగా కలిగి ఉండేలా చూసుకోవాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్, వాహన రికార్డులు సక్రమంగా లేకపోతే వారిపై చట్టపరమైన చర్యలు చేపడతామన్నారు. వాహనాలు తోలేటపుడు ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు.అతివేగం ప్రాణానికే ప్రమాదకరమవుతుందన్నారు. కుటుంబ సభ్యులను మరియు బాధ్యతలను దృష్టిలో ఉంచుకుని వాహనాలు నడపడం వలన ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా ఉంటారని, వాహనదారులు ప్రతి ఒక్కరూ వాహనాలు తోలేటపుడు తగిన జాగ్రత్తలు తీసుకుని సురక్షితంగా గమ్యం చేరేలా ఉండాలని పలువురు వాహనదారులకు సూచించారు.అలాగేమొబై ల్ మాట్లాడుతూ , మద్యం సేవించి వాహనాలు నడపడం వలన ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు.అంతేగాక మైనర్లు వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామన్నారు. కావున వాహనదారులు పోలీసు నిబంధనలు పాటిస్తూ ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలన్నారు. ముఖ్యంగా ఆటోవారు ప్యాసింజర్లను ఎక్కించుకునే సమయంలో నడి రోడ్డుపై నిలిపి ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలిగించరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పావ్‌భాజీ మసాలా

**వీధుల్లో దొరికే తినుబండారాల్లో చిన్నా పెద్దా అందరికీ నచ్చేస్తుంది పావ్ భాజీ.** ఇది ఇంట్లోనే చేసుకోవచ్చు. ఆ మసాలా పొడి గనుక సిద్ధంగా ఉంటే.. ఈ వర్షాకాలం ఎప్పుడంటే అప్పుడు వేడివేడిగా పావ్‌భాజీ తిని ఆనందించవచ్చు. పావ్‌భాజీ మసాలా కోసం.. ధనియాలు-4 టేబుల్ స్పూన్లు, జీలకర్ర- 2 టేబుల్ స్పూన్లు, ఆమ్‌చూర్ పౌడర్, మిరియాలు-టేబుల్ స్పూన్ చొప్పున, సోంపు-ముప్పావు టేబుల్ స్పూన్, కశ్మీరీ ఎండుమిర్చి-8, లవంగాలు-10, యాలకులు-2, ఒక బిర్యానీ ఆకు, రెండు అంగుళాల దాల్చినచెక్క, చెంచా పసుపు సిద్ధంగా ఉంచుకోవాలి. కడాయిలో ధనియాలు, జీలకర్రలను మంచి వాసన వచ్చేదాకా వేయించాలి. వాటిని పళ్లెంలోకి తీసి.. బిర్యానీ ఆకు, దాల్చినచెక్క, మిరియాలు, యాలకులు, లవంగాలు, సోంపులను వేయించాలి. చివర్లో కశ్మీరీ ఎండుమిర్చిని కూడా వేయించాలి. అన్నిటినీ చల్లారనిచ్చి.. ఆమ్‌చూర్ పౌడర్, పసుపు చేర్చి మెత్తటి పొడి చేయాలి. ఇక తినాలనిపించినప్పుడు ఉల్లి, టొమాటో, క్యాప్సికం, బంగాళదుపం, బఠాణీలతో చేసే భాజీలో-పావ్‌భాజీ మసాలా జోడించాలి. పావ్‌లను వెన్నతో వేయించి.. భాజీతో తింటే మస్త్ మజానే కదా!

# ఇవి పంచుకుంటున్నారా..



**కొందరు మేకప్ ఉత్పత్తులు అందులో ఉపయోగించే బ్రష్‌లను సైతం ఇతరులతో పంచుకొంటూ ఉంటారు. మీరూ అంతేనా? అయితే జాగ్రత్త! అలా చేయడం వల్ల చర్మానికి హాని కలిగే అవకాశాలు చాలానే ఉన్నాయంటున్నారు నిపుణులు. మరి, సౌందర్య సంరక్షణలో భాగంగా ఏయే ఉత్పత్తులను ఇతరులతో పంచుకోకూడదో తెలుసుకుందామా..**

స్నేహితులు లేదా బంధువుల్లో ఎవరివైనా లిప్‌స్టిక్/లిప్‌గ్లాస్/ మేకప్ నరబష్.. ఇలా ఏది కనిపించకపోయినా వెంటనే పక్కనున్న వాళ్లు ఇదిగో.. నాది తీసుకో అంటూ అందించడం లేదంటే మనమే వాళ్లను అడగడం సర్వసాధారణమే. అయితే ఆ క్షణానికి అందంగా కనిపించడానికి అది ఉపయోగ పడినా ముందు ముందు మాత్రం సౌందర్యపరంగా చాలా నష్టాలే ఎదుర్కోవాల్సి రావచ్చు. అందుకే సౌందర్య సంరక్షణలో భాగంగా కొన్ని ఉత్పత్తులను ఇతరులతో అస్సలు పంచుకోకూడదు.

**పౌడర్ రూపంలో ఉంటే...** మేకప్‌లో ఉపయోగించే ఫౌండేషన్, ఐ షాడో.. వంటివి కొన్ని పౌడర్ రూపంలో కూడా ఉంటాయి. అయితే వీటిని ఒకరి కంటే ఎక్కువమంది చేతితో తాకినా లేదా బ్రష్‌తో అప్లై చేసుకున్నా అందులో బ్యాక్టీరియా చేరే అవకాశాలు ఎక్కువ. ఫలితంగా మొటిమలు రావడం, చర్మ సంబంధిత ఇన్ఫెక్షన్లు దరిచేరడం వంటి సమస్యలు రావచ్చు. కాబట్టి పౌడర్ రూపంలో ఉన్న ఉత్పత్తులను ఇతరులతో అస్సలు పంచుకోకూడదు.



**లిప్‌స్టిక్/లిప్‌గ్లాస్:..** చాలామంది రంగు బాగుందనో లేక మంచి లుక్ ఇస్తుందనో ఇతరుల లిప్‌స్టిక్/ లిప్‌గ్లాస్ ఉపయోగిస్తూ ఉంటారు. అయితే ఇతరులవి మనం ఉపయోగించడం వల్ల వాటిపై ఉన్న బ్యాక్టీరియా మన అధరాల పైకి చేరే అవకాశాలు లేకపోలేవు. అలాగే మన అధరాలపై ఉన్న తేమలో ఉండే బ్యాక్టీరియా కూడా వాటికి తోడై పెదాలకు హాని కలిగించవచ్చు. కాబట్టి ఇవి కూడా ఎవరివి వారూ ఉపయోగించుకోవడం శ్రేయస్కరం.

**కళ్ల సంబంధిత ఉత్పత్తులు.....** ఐ షాడో, మస్కారా, ఐ లైనర్.. వంటి ఐ మేకప్ ఉత్పత్తులను చాలా జాగ్రత్తగా ఉపయో గించాల్సి ఉంటుంది. ముఖ్యంగా ఇతరుల ఐ మేకప్ ఉత్పత్తులు ఉపయోగించేటప్పుడు వారికి ఏమైనా కళ్ల సంబంధిత ఇన్ఫెక్షన్లు ఉంటే అవి మనకు కూడా వచ్చే అవకాశాలు లేకపోలేవు. అలాగే ఆ ఉత్పత్తుల్లోని బ్యాక్టీరియా వల్ల కళ్లు ఎర్రబడడం, నీళ్లు కారడం, మండడం.. వంటి సమస్యలు కూడా తలెత్తుతాయి.



**మూతలు ఉండేవి..** కొన్ని రకాల క్రీమ్‌లు, పౌడర్లు మూతలు ఉండే చిన్న చిన్న సీసాల్లో లభ్యమవుతుంటాయి. వీటిని కూడా ఇతరులతో పంచుకోకూడదు. అలా షేర్ చేసుకోవడం వల్ల వారు ఉపయోగించినప్పుడు వారి చేతుల్లో ఉండే హానికారక బ్యాక్టీరియా ఈ ఉత్పత్తుల్లోకి చేరుతుంది. అవి మనం వాడడం వల్ల మన చర్మానికి కూడా నష్టం వాటిల్లుతుంది.



**మేకప్ బ్రష్‌లు...** మేకప్ వేసుకోవడానికి ఉపయోగించే బ్రష్‌లను కూడా ఇతరులతో పంచుకోకూడదు. ఇతరులు వాటిని ఉపయోగించినప్పుడు వారి చర్మం మీద ఉండే బ్యాక్టీరియా, క్రిములు వంటివి మేకప్ ఉత్పత్తుల్లోకే కాదు. వాటిని తిరిగి మనం ఉపయోగించినప్పుడు మన చర్మం మీదకు కూడా చేరతాయి. కాబట్టి మేకప్ వేసుకోవ డానికి ఉపయోగించే బ్రష్‌లను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవడంతో పాటు ఇతరులతో పంచుకోకుండా ఉండడం మంచిది.

ఇవి కూడా.. లిక్విడ్ ఫౌండేషన్, లిక్విడ్ ఐ లైనర్, క్రీమ్ రూపంలో ఉండే ఉత్పత్తులు, నెయిల్‌పాలిష్, హెయిర్ బ్రష్‌లు, క్లెన్సింగ్‌కి ఉపయోగించే స్పాంజ్‌లు మేకప్ వేసుకోవడానికి వాడే పఫ్‌లు, ఐ లాష్ కర్లర్, ట్వీజర్స్, ప్లక్కర్స్, లిప్‌బామ్, స్నానానికి ఉపయోగించే ఉత్పత్తులు, సాధనాలు.. మొదలైనవన్నీ ఇతరులతో పంచుకోకుండా ఉండడం మంచిది.

# పెద్దమ్మాయికి బాధ్యత ఎక్కువ..



**చిన్నదానికి దెబ్బ తగిలింది, కూడా ఉన్నావుగా.. చూసుకోలేదా.. అంటూ ఇంట్లో పెద్ద పిల్లలను అజమాయిషీ చేస్తారంతా. తీరా చెల్లిలికన్నా పెద్దమ్మాయిది రెండేళ్లు ఎక్కువ ఉంటుంది. అయినా చిన్నవాళ్ల బాధ్యత పెద్దవాళ్లదే అంటారంతా. దీంతోపాటు పుట్టిన క్రమం పిల్లల వ్యక్తిత్వాన్ని గణనీయంగా ప్రభావితం చేస్తుందంటున్నాయి పలు పరిశోధనలు.**

సంతానంలో పిల్లలు పుట్టే క్రమం వారి స్వభావం, ప్రవర్తనను ప్రభావితం చేస్తాయంటున్నాయి అధ్యయనాలు. అందరికన్నా పెద్దవాళ్లు కుటుంబంలో బాధ్యతగా, నాయకత్వ స్థానంలో ఉంటాయి. తల్లి దండ్రుల ఏకాగ్రత, అడిగిందల్లా పొందడం వంటివన్నీ ముందుగా వీరికే దక్కుతాయి. దీంతో అందరి ప్రేమ దక్కి తాము కూడా స్నేహభావంతో ఉంటారు. తన తర్వాత పుట్టిన పిల్లల బాధ్యత రావడంతో బాధ్యతాయుతంగా మారతారు. తమ్ముడు అల్లరి చేస్తే తప్పు అని చెప్పాలి కదా అనే తల్లిదండ్రుల మాటలతో తనకన్నా చిన్న వారికి తాను రోల్‌మోడల్‌గా ఉండాలనే వ్యక్తిత్వం వస్తుంది.

**మధ్యవాళ్లు..** తనకన్నా పెద్దవాళ్లు, చిన్నవాళ్లకు మధ్య సతమతుల్యంగా ఉంటారు. తమకంటూఐ గుర్తింపు పొందడానికి కృషి చేస్తూ, నైపుణ్యాలను పెంచుకుంటారు. తమకన్నా పెద్దవారికి, చిన్నవారికి సహకారానినన అందిస్తూ, వాళ్ల మధ్య వచ్చే విభేదాలకు మధ్యవర్తిత్వం వహిస్తారు. ఇక, చివరి పిల్లలు పుట్టే సమయానికి తల్లిదండ్రులకు పెంపకంలో అనుభవం వస్తుంది. ఒత్తిడికి గురికాకుండా పెంచడంవల్ల ఈ పిల్లల్లో ఆందోళన ఉండదట. అందరి ప్రేమ పొంది గారంగా పెరుగుతారు. నిర్లక్ష్యం వైఖరి వస్తుంది. నియమాలు, నిబంధనలు సడలి సాహసోపేతంగా ఉంటారు.

**ఒకే ఒక్కరైతే...** తల్లిదండ్రుల నుంచి ఎక్కువ ప్రేమ దొరుకుతుంది. పోటీ లేకుండా పెరుగుతారు. మనసుకు నచ్చింది చేస్తారు. అమ్మానాన్నతో ఎక్కువ గడుపుతారు. అయితే అనుకున్నది అందకపోతే తీవ్రమైన ఒత్తిడికి గురవుతారు. ఉన్నతవిద్యను అభ్యసించడంలో, సామాజిక నైపుణ్యాలను పెంపొందించుకోవడంలో ముందుంటారట. పిల్లల వరుసక్రమం ప్రకారం కాకుండా, ప్రతి సంతానం వ్యక్తిగత జలాలను పెంపొందించేలా తల్లిదండ్రులు మద్దతు అందించగలిగితే వాళ్ల వ్యక్తిత్వాన్ని సరైన రీతిలో మలచొచ్చు అంటున్నారు నిపుణులు.

## మైనార్టీలకు సబ్సిడీ రుణాలు

**నిమ్మనపల్లె, మే 5 ప్రభాతవార్త :**

మైనార్టీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలను ప్రభుత్వం అందిస్తోందని ఎంపిడిఓ పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం, క్రిష్టియన్ మైనార్టీ వర్గాల ప్రజలకు ప్రభుత్వం కార్పొరేషన్ ద్వారా సబ్సిడీపై రుణాలు అందిస్తోందన్నారు. ముస్లింలకు రూ.లక్ష నుంచి 8లక్షల వరకు, క్రిష్టియన్లకు రూ.లక్ష నుంచి 5లక్షల వరకు రుణ సౌకర్యం కల్పిస్తుందన్నారు. వీటిలో 50శాతం రాయితీ కలదన్నారు. ఈనెల 25లోపు ఆసక్తి కలిగిన మైనార్టీ క్రిష్టియన్, ముస్లింలు ధరఖాస్తులు ఆన్‌లైన్‌లో చేసుకోవాలన్నారు.

## సబ్సిడీపై రైతులకు పశువుల దాణా పంపిణీ

### పశువైద్యాధికారి సురేష్



దాణా పంపిణీ చేస్తున్న దృశ్యం

**నిమ్మనపల్లె, మే 5 ప్రభాతవార్త :**

నిమ్మనపల్లె మండలంలో రైతులకు సబ్సిడీపై పశువుల దాణాను అందచేస్తున్నట్లు పశువైద్యాధికారి సురేష్ తెలిపారు. ఈ సందర్బంగా సోమవారం స్థానికంగా మాట్లాడుతూ మండలానికి మొదటగా 250బస్తాల దాణా వచ్చిందన్నారు. నిమ్మనపల్లె, తవళం, కొండయ్యగారిపల్లె, సామకోటివారిపల్లె పంచాయితీలకు చెందిన ఎస్‌సి, ఎస్‌టి రైతులకు అందించడం జరుగుతుందన్నారు. 50కిలోల బస్తా రూ.1110లు పలకగా 50శాతం ధరతో రూ.555లకే అందిస్తున్నట్లు తెలిపారు. ఒక్కోకుటుంబానికి ఒక్క బస్తా మాత్రమే రాయితీపై ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి రైతు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యమ్రకంలో సర్పంచ్‌లు, పాపులమ్మన మల్లప్ప, రెడ్డప్ప, మండల నాయకులు రాజన్న, రెడ్డప్పరెడ్డి, పుర్రా వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ నాయకుడు జీవి రమణకు సన్మానం




సన్మానిస్తున్న మాదాసు మురళి, తదితరులు

**ప్రొద్దుటూరు, మే 5, ప్రభాత వార్త :**

ఛలో పిఠాపురం కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించి పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్నటువంటి జనసేన పార్టీ సీనియర్ నాయకులు జీవి రమణని ప్రొద్దుటూరు జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక నందిని క్లాత్ మార్కెట్ లోని మాదాసు మురళి కార్యాలయంలో శాలువా కప్పి అభినందించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళీ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాల కోసం ఎటువంటి త్యాగాలు చేయడానికి అయినా వెనకాడమని అన్నారు. పార్టీ అభివృద్ధి కొరకు జీవి రమణ సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కృష్ణయ్య యాదవ్, దేవానంద్, సంజీవ్, సుబ్బారెడ్డి, రవి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన రైల్వే ఐఆర్‌టిఎస్ శ్రీకాంత్ రెడ్డి



**రాయచోటి, మే 5ప్రభాత వార్త**

రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారిని సోమవారం రాయచోటి పట్టణంలోని స్టేట్ గెస్ట్ హౌస్ నందు రైల్వే ఐఆర్ టి ఎస్ శ్రీకాంత్ రెడ్డి మంత్రివర్యులను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా మీదుగా వెళుతున్న సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ రాజంపేట రైల్వే స్టేషన్ లో కూడా ఆపేందుకు చర్యలు తీసుకోవాలని ఆయనకు సూచించారు. ఇందుకు వెంటనే స్పందించిన రైల్వే ఐఆర్ టి ఎస్ శ్రీకాంత్ రెడ్డి తమరు చెప్పినట్లు సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ రాజంపేట రైల్వే స్టేషన్ లో ఆపేందుకు వెంటనే చర్యలు తీసుకుంటామని మంత్రివర్యులకు తెలిపారు.

Form No.3
(See Regulation 13 (1)(a))

**HON'BLE DEBTS RECOVERY TRIBUNAL**
**HYDERABAD (DRT 2)**
**1st Floor, Triveni Complex, Abids, Hyderabad - 500 001**
**Case No.: OA/217/2025**
**Summons under Sub Section (4) of Section 19 of the Act, read with Sub Rule (2A) of Rule 5 of Debts Recovery Tribunal (Procedure) Rules, 1993**

Exh.No.: 8097

State Bank of India
Vs
Pavan Kumar Tanjavuru

**To,** Sri Pavan Kumar Tanjavuru, S/o T.Kishore, Beside Brahmana Seva Sangam, Proddatur, YSR District- 516 360. Cell: 95810 40772.
Also at :
**Sri Pavan Kumar Tanjavuru, S/o. T. Kishore, H.No.6/642, UP Arts College Road, Proddatur.**

**SUMMONS**

Whereas, OA/217/2025 is listed before the Hon'ble Presiding Officer / Registrar on 28.4.2025.
WHEREAS, this Hon'ble Tribunal is pleased to issue summons / notice on the said Application under Section 19 (4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs.24,70,925/- (application alongwith copies of documents etc. annexed).
In accordance with sub-section (4) of Section 19 of the Act, you, the defendants are directed as under:-
i) to show cause within thirty days of the service of summons as to why Relief prayed for should not be granted;
ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the Applicant under serial number 3A of the Original Application.
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the Original Application, pending hearing and disposal of the application for attachment of properties;
iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the Bank or financial institutions holding security interest such assets.
You are also directed to file the Written Statement with a copy thereof furnished to the Applicant and to appear before this Registrar on 11/06/2025 at 10.30 A.M., failing which, the Application shall be heard and decided in your absence.
Given under my hand and Seal of this Tribunal on this date 29.4.25.

**Sd/- Signature of the Officer Authorised to issue Summons**
**Note: Strike out whichever is not applicable.**

## ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించిన మంత్రి

రాయచోటి మే 5 ప్రభాతవార్త :



మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోమవారం చిన్న మండెం మండల పర్యటన సందర్భంగా మల్లూరు కస్పానందు మినీ బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మల్లూరు కస్పా గ్రామ ప్రజలు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల సమస్యలను విన్న మంత్రివర్యులు అక్కడికక్కడే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలు పరిష్కరించడం జరిగింది. దీంతో మల్లూరు కస్పా ప్రజలు మంత్రివర్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన సేవలందించాలి

### మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి మే 5 ప్రభాతవార్త :

సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలందించాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం చిన్న మండెం మండలం, కొత్తపల్లిలో సచివాలయ సిబ్బంది మంత్రివర్యులను కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు వివిధ సమస్యలపై సచివాలయానికి వస్తుంటారని, సచివాలయానికి వచ్చే సర్వీసులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కారం చూపాలన్నారు. ప్రజలకు జాప్యం లేకుండా ప్రభుత్వ సేవలను పారదర్శకంగా అందించాలని అప్పుడే ప్రజలకు మనపై నమ్మకం కలుగుతుందన్నారు. సచివాలయ సిబ్బందికి ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవచ్చునని మంత్రి వారికి తెలిపారు.

## కార్మిక సమస్యలపై వినతి పత్రం

(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)



కార్మిక సమస్యలపై రాజంపేట మున్సిపల్ కమిషనర్ కు సోమవారం సిఐటియు, మున్సిపల్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈనెల 20వ తేదీన జరగనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా జిల్లా సిఐటియు ఉపాధ్యక్షులు చిట్వేల్ రవికుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు పివి రమణ, లక్ష్మీదేవి, ఓబయ్య, ప్రసాద్, ఎంవి రమణలు పాల్గొన్నారు.

## ఆర్‌టిసి సమస్యలను పరిష్కరించండి

### ఏపీ జేఏసీ రాజంపేట తాలూకా చైర్మన్ ఎస్.వి.రమణ



(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)

రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆర్టీసీలో ఉన్నటువంటి అపరిష్కృత సమస్యల పరిష్కారం పై నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం వినతిపత్రం సమర్పించినట్లు ఏపీ జేఏసీ రాజంపేట తాలూకా చైర్మన్ ఎస్.వి.రమణ డిమాండ్ చేశారు. అపరిష్కృతంగా ఆర్‌టిసిలో ఉన్న 33 డిమాండ్ల పైన రాజంపేట తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాజమాన్యానికి లెటర్ ఇచ్చినా ఒక్క సమస్య పరిష్కారం కాకపోగా అంచెలంచెలుగా యాజమాన్యానికి నిరసన తెలియజేస్తున్నప్పటికీ యాజమాన్యంలో ఎటువంటి స్పందన రానందున ఈరోజు మండల తహసిల్దార్‌కు వినతి పత్రం సమర్పించిన్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈరోజు రాజంపేట డిపో కమిటీ మరియు గ్యారేజ్ కమిటీ ఆధ్వర్యంలో రాజంపేట తహసిల్దార్‌కు వినతిపత్రం సమర్పించడం జరిగిందన్నారు. ఇందులో ప్రధాన డిమాండ్లో 1/ 2019 సర్క్యులర్ అమలు చేయాలని, మహిళలకు చైల్డ్‌కేర్ లీవులు మంజూరు చేయాలని, వెంటనే ప్రమోషన్లు కల్పించాలని, గ్యారేజ్ నందు సరైన పనిముట్లు కనిపించాలని, అనారోగ్య సెలవులకు పూర్తి జీతం చెల్లించాలని, పారదర్శకమైన ట్రాన్స్ఫర్ పాలసీని అమలు చేయాలని, రిటైర్డ్ ఉద్యోగులకు సూపర్ లగ్జరీ బస్సులు అనుమతించాలని, ఏపీఎస్ ఆర్టీసీలో ఉన్న కేడర్స్ టెన్ను అమలు చేయాలని, అవుట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట తాలూకా ఏపీ జేఏసీ చైర్మన్ ఎస్వి రమణతో పాటు రాజంపేట డిపో కార్యదర్శి రమణ, డిపో అధ్యక్షులు శివయ్య, డిపో కన్వీనర్ కేవెచ్ ప్రసాద్, డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ జిబి రమణ, డిపో చైర్మన్ కేజీ ప్రసాద్, డిపో ఉపాధ్యక్షులు జయశంకర్, ఎమ్మెస్ శంకర్, డిపో ట్రెజరర్ బీజే ప్రకాష్, గ్యారేజ్ ట్రెజరర్ బిఎన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## 8 నుండి వెల్లాల బ్రహ్మోత్సవాలు ప్రారంభం

రాజుపాళెం, మే 05, ప్రభాతవార్త.

మండల పరిధిలోని వెల్లాలపుణ్యక్షేత్రం 8వతేది గురువారం నుండి 16వతేది శుక్రవారం వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. ఈపుణ్య క్షేత్రంలో శ్రీఆంజనేయస్వామి సంజీవని పర్వతంతో శ్రీసంజీవరాయస్వామి భక్తులకు దర్శనం ఇస్తారు. మూలవిరాట్ శ్రీచెన్నకేశవస్వామి, శ్రీసంజీవరాయస్వామి, శ్రీబీమలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఎంతో గొప్పగా జరుపుకోవటం, అంగరంగవైభవంగా రోజుకొక రూపంలో దర్శనమిస్తూ భక్తుల పూజలందుకుంటారు. 8న ధ్వజారోహణం, ముఖ్యంగా 9వతేదిన శుక్రవారం మూలవిరాట్ శ్రీచెన్నకేశవస్వామి శ్రీదేవి, భూదేవి సమేతంగా కళ్యాణోత్సవం, 10న సింహ్మవాహనం, 11న హనుమంతోత్సవం, 12న ప్రధాన ఘట్టం గరుడోత్సవం, 14న ముఖ్యఘట్టం స్వామివారి రథోత్సవం, ఈఉత్సవంను తిలకించుటకు రాష్ట్ర నలుమూలలనుండి, ఇతర రాష్ట్రాలనుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ముక్కులు చెల్లించుకుంటారు. ఈబ్రంహోత్సవాలకు వెల్లాలక్షేత్రంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా మండే ఎండలను దృష్టిలో ఉంచుకొని చలువ పందిర్లతో పాటు ఆలయ ప్రాంగణంలో, క్షేత్రంలోని పరిసరాలలో అన్ని ఎర్పాట్లను ఉత్సవకమిటి చేర్మెన్ జిఎల్.నారాయణరెడ్డి, ఇఓ వెంకటరమణ, కమిటి సభ్యులు, అధికారులు బ్రహోత్సవాలకు పెద్దసంఖ్యలోహాజరుఅయ్యే భక్తులసౌకర్యార్థం తీర్చిదిద్దుతున్నారు.

## 30యూనిట్లు మంజూరు

రామసముద్రం మే 5 ప్రభాతవార్త

మండలంలో ఎస్సి కార్పొరేషన్ ద్వారా 30యూనిట్లు మంజూరయ్యాయని ఎంపిడిఓ భానుప్రసాద్ తెలిపారు. సోమవారం ఎంపిడిఓ కార్యాలయంలో మాట్లాడుతూ నెట్ సెంటర్, ఎలక్ట్రీకల్, బేకరి వంటి పలు రకాల యూనిట్లకు 40 నుంచి 60శాతం సబ్సిడీ ఉంటుందన్నారు. అర్హులైన ఎస్సి లు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. గ్రామ కార్యదర్శులు లబ్ధిదారులకు తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ భానుప్రసాద్, టిడిపి సీనియర్ నాయకులు గడ్డిఉత్పత్తి దారుల సంఘంఅధ్యక్షులు తిప్పన్న, నాగరాజస్వామి సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థుల ప్రైవేట్ విద్య కోసం ఆన్లైన్ దరఖాస్తులు

యర్రగుంట్ల మే 5 ప్రభాతవార్త



విద్య హక్కు చట్టం కింద పేద వర్గాల విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్యకు సంబంధించి ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని సోమవారం మండల విద్యాశాఖ అధికారి శివప్రసాద్ తెలిపారు. విలేకరుల సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధన ప్రకారం అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో 2025 26 సంవత్సరానికి ఒకటవ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవడానికి ఆన్లైన్లో ప్రారంభమయ్యాయి అని తెలిపారు. 25 శాతం సీట్లు పేద వర్గల పిల్లలకు ప్రైవేటు పాఠశాలలు కేటాయించాలని తెలియజేశారు. సీబీఎస్ఈ స్టేట్స్ సిలబస్ను అనుసరిస్తూ పాఠశాలల్లో ప్రవేశం పొందడానికి ఈనెల 19 లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ పథకానికి అనాథ హెచ్ఐవి బాధితుల, దివ్యాంగులు, షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల, బిసి, మైనార్టీ, ఓసి అల్పాదయా వర్గాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు అర్హులని, ఈ చదవకాశాన్ని సద్వినియోగించుకోవాలని శివప్రసాద్ తెలియజేశారు.

## ప్రభుత్వ భూములను కాపాడండి

పెనగలూరు మే 5 ప్రభాతవార్త



మండలంలో భూకబ్జాలకు గురైన భూములు గురించి రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పెనగలూరు మండల కార్యదర్శి గానిగి పెంట ఆదినారాయణ ఆధ్వర్యంలో ఇన్చార్జికి వినతిపత్రం అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య. మాట్లాడుతూ పెనగలూరు మండలంలో రాజకీయ నాయకులు ఊసరవెల్లిలా రంగులు మారుతూ ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకు కొమ్ముకాస్తూ ఆ పార్టీ మెయిన్ నాయకులను మంచి చేసుకుని ప్రభుత్వ భూములు మండల పరిధిలో ఎక్కడున్నా కూడా ఎతికి వెతికి కబ్జా చేస్తూ పేద ప్రజలు కడుపులు కొడుతూ ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారన్నారు. సబ్ కలెక్టర్ అయినా స్పందించి ఈ కబ్జాదారులపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐగా మేము తెలియజేసుకుంటున్నాము. లేనిపక్షంలో పెనగలూరు మండల పరిధిలో ఉన్నటువంటి నిరుపేదలైనటువంటి వారిని కలుపుకొని పెనగలూరు మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టి పేదల పక్షాన నిలబడి పేదవారికి న్యాయం జరిగేంత వరకు ఎర్ర జెండాలతో పోరాటాలకు సిద్ధమవుతామని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా మేము హెచ్చరిక చేస్తూ ఉన్నాం కార్యక్రమంలో పాల్గొన్న వారు సిపిఐ పెనగలూరు మండల కార్యవర్గ సభ్యులు రేవూరి శంకరయ్య. మన్యం ఓబయ్య. కొరముట్ల హరి. మన్యం నారాయణ. మన్యం నరసింహులు. తదితర గ్రామస్తులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## పద్య పఠనంతో విలువలు పరిమలిస్తాయి

ప్రొద్దుటూరు మే10, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణం రామేశ్వరం బాలబాలికల గ్రంథాలయం ఆధ్వర్యంలో వసంత పేట మున్సిపల్ స్కూలు నందు నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరానికి సోమవారం ప్రముఖ రచయిత కేంద్ర సాహిత్య అకా డమీ పురస్కార గ్రహీత డికె చదువుల బాబు ముఖ్య అతిదిగా విచ్చేసి విద్యార్థులతో శతక పద్యాలు పలికించారు. విద్యార్థులకు పద్య పఠనం పై మెలకువలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్యాలలోని మంచిని గ్రహించి ఆచరిస్తే జీవితం పరిమళిస్తుందని మానసిక వికాసం కలుగు తుందన్నారు. వేమన, సుమతి తెలుగుబాల మొదలగు శతక పద్యాలు వినడం చదవడం, వ్రాయడం వల్ల చక్కటి ఆదర్శవంతమైన జీవితానికి విలువలతో కూడిన నడవడికను పద్యాలు నేర్పిస్తాయన్నారు. పద్యాలను పఠించగల సామర్థం కలిగివుండాలని ఆయన అభిప్రాయపడ్డారు. అనంతరం విద్యార్థులకు జిరాఫీ చెస్ కోచ్ నాగార్జున, అరవిందలు, క్యారమ్స్, ఖో ఖో ఆటలు. నేర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవిశంకర్ రెడ్డి హై స్కూల్ సిబ్బంది రెహ్మాన్, శారద, గ్రంథాలయం కార్డు అసిస్టెంట్ ఇబ్రాం సాహెబ్ తదితరులు. పాల్గొన్నారు.

## ఎద్దుల రాయపురెడ్డికి రాష్ట్ర స్థాయి పదవి

ప్రొద్దుటూరు మే 5 ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు ఎద్దుల రాయపరెడ్డికి వైసిపి రాష్ట్ర ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్స్ విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి పదవి వరించింది. శనివారం వైసిపి రాష్ట్ర శాఖ ఎద్దుల రాయపరెడ్డి ని నియమిస్తూ ఆయనకు లేఖ పంపింది గత కొన్ని సంవత్సరాలుగా మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తోడుగా నడుస్తూ ప్రొద్దుటూరు నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి చేసిన ఆయన సేవలను గుర్తించి మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆశీస్సులతో వైసిపి ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్స్ విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా తనకు ఈ పదవి రావడానికి ఆశీస్సులు అందించిన మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయక స్టేట్ ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్స్ విభాగంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## కన్యకాపరమేశ్వరి జయంతి మహోత్సవానికి తరలిరాండి

రామసముద్రం మే 5 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని బజారు వీధిలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో బుధవారం అమ్మ వారి జయంతి మహోత్సవం జరుగుతుందని ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు నరసింహులు శెట్టి, యువజన సంఘం జై కుమార్, మహిళా సంఘం సుబ్బమ్మ, వాసవి క్లబ్ అధ్యక్షురాలుపూర్ణిమ, శ్రీనివాసులు, (శ్రీనివాస జ్యులరీ )గబ్బురి సుదర్శన్ బాబు, నాగభూషణ్ శెట్టి చిన్ని(మెడికల్) రాజశేఖర్, నాగరాజు(అప్పి )బద్రీనాథ్, రమేష్ సురేష్(చిన్న )మధుసూదన్, హర్డ్ వేర్ రమేష్, సురేష్, ఆదెప్పశెట్టి, దినేష్ మురగన్ ఏంటర్ ప్రయిస్ నాగేంద్ర, మణికంఠ మధు, సత్యనారాయణ ,హోటల్ చలపతి, శ్రీనాథ్, నరసన్న, ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 7 గంటలకు మహా ప్రాకార ప్రదక్షణం, చండిహోమం, పంచామృతాభిషేకం, సహస్ర నామ కుంకుమార్చన, 1230 కి పూర్ణాహుతి జరుగుతుందని వారు వివరించారు. సాయంత్రం 7గంటలకు ఆర్య వైశ్య మహిళామూర్తులతో శ్రీ వాసవిమాతకు లక్ష కుంకుమార్చన జరుగుతుందని తెలిపారు. కావున భక్తా దులందరూ ఈ పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి శ్రీవాసవిమాత అనుగ్రహము పొందవలిసినదిగా వారు కోరారు.

## వాహనాలు తనిఖీ నిర్వహించిన ఎస్సై

రామసముద్రం మే 5 ప్రభాతవార్త



మండల కేంద్రం లో వాహనాలు తనిఖీ నిర్వహించారు. సోమవారం సాయంత్రం కర్ణాటక భార్డర్ నుంచి వచ్చి పోయే వాహనా లను తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహన ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులు లేదా వాహన యజమానిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై రవికుమార్ తెలిపారు. తనిఖీలో ఎస్సై జి.రవికుమార్, బాలాజీ, సురేంద్ర యాదవ్ పాల్గొన్నారు.

## పార్టీ కార్యాలయానికి స్థలం కేటాయించవలసిందిగా అర్జీ

పెనగలూరు మే 5 ప్రభాతవార్త



రాష్ట్ర కార్యనిర్వాహన కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు ఆదేశాలు మేరకు మండల పార్టీ అధ్యక్షులు ఏంజెల్ నారాయణరెడ్డి ఎమ్మార్వోకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అన్న సిద్ధాంతంతో తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం బడుగు బలహీన వర్గాల రాజకీయ చైతన్య కోసం అన్న నందమూరి తారక రామారావు గారు తెలుగుదేశం పార్టీ స్థాపించారు నాటి నుంచి నేటి వరకు అన్ని వర్గాలకు అండగా నిలుస్తూ తెలుగుదేశం పార్టీ స్థాపించి 43 సంవత్సరాల దాటిన ఇప్పటికీ చెక్కుచెదరకుండా అధికారం ప్రతిపక్షం అనే తేడా లేకుండా అనుక్షణం తెలుగు ప్రజలకు సేవలు అందిస్తుంది అలాంటి తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి మరియు పార్టీ స్థాపించిన అన్న నందమూరి తారక రామారావు ( మాజీ ముఖ్యమంత్రివర్యులు) విగ్రహం ప్రతిష్టించుటకు పెనగలూరు మండలంలో పెనగలూరు పంచాయతీలో వివాదాస్పదం లేని భూమిని ఐదు సెంట్లు కేటాయించవలసిందిగా ఆ స్థలానికి అయ్యే ఖర్చు మేమే ప్రభుత్వానికి చెల్లించ గలవారుమని ఆర్జీలో తెలియజేయడమైనది . ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు షేక్ షామీర్ భాష కోలా మురళి తాటిపోయిన తన కాకి శ్రీరాం ఈ విజయభాస్కర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మిట్స్ విద్యార్థులకు స్కాలర్షిప్లు

కురబలకోట మే 5 ప్రభాతవార్త



మదనపల్లె సమీపం లోని మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ కళాశాల నందు బి.టెక్ చదువుతున్న 170 మంది విద్యార్థినిలకు ఏఐసీటీఈ (అఖిల భారత సాంకేతిక విద్యా మండలి), న్యూ ఢిల్లీ మెరిట్ స్కాలర్షిప్ లు పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి యువరాజ్ అన్నారు. చదువుకోవాలి అనే ఆలోచన, తెలివితేటలు ఉండి ఆర్థిక పరిస్థితుల కారణంగా చదువుకు దూరమవుతున్న అమ్మాయిలకు ఏఐసీటీఈ స్కాలర్షిప్ పేరిట భరోసా కల్పిస్తోంది అని, ఆర్థికంగా అండగా నిలవడానికి అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఏఐసీటీఈ) న్యూ ఢిల్లీ వారు ఇంజినీరింగ్ చదువుతున్న అమ్మాయిల కోసం ప్రగతి స్కాలర్షిప్ పేరుతో స్కాలర్షిప్లు ఏర్పాటు చేసింది అని అన్నారు. ఎంపిక అయిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున మొత్తం రూ. 85 లక్షలు అందించినట్లు ఆయన అన్నారు. స్కాలర్షిప్లు అందుకున్న విద్యార్థులను కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, స్టూడెంట్ వెల్ఫేర్ ఆఫీసర్ డాక్టర్ సమీనా, మోలాలి అభినందనలు తెలియజేసారు.

## దారికి అడ్డంగా కంచె వేశారంటూ ఫిర్యాదు

పీలేరు మే 5 ప్రభాతవార్త:



వినతి పత్రం ఇస్తున్న గ్రామస్తులు

ఊరి పిల్లలు బడికి వెళ్లే దారికి అడ్డంగా కంచె వేసారంటూ నక్కల మాదిగపల్లి గ్రామస్తులు సోమవారం కెవి పల్లె మండల తహశీల్దారుకు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే కెవి పల్లి మండలం, నూతన కాల్వ పంచాయతీ, నక్కల మాదిగపల్లిలో 30 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. ఎన్నో ఏళ్లుగా కాలనీ పిల్లలు బడికి వెళ్లే దారికి, అదే గ్రామానికి చెందిన అగ్రకులస్తులు దారికడ్డంగా కంచె వేశారు. దీంతో ఆ కాలనీవాసులు మండల దళిత సీనియర్ నాయకులు ముల్లంగి చంద్రయ్య సహకారంతో సోమవారం స్థానిక మండల తహశీల్దారు నరేంద్రకు ఫిర్యాదు చేశారు. స్పందించిన తహశీల్దారు ఆ గ్రామాన్ని సందర్శించి దారి సమస్యపై విచారణ జరిపి తనకు నివేదిక అందివ్వాలని రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమణను ఆదేశించారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ నూతనకాల్వ గ్రామాన్ని సందర్శించి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా అక్కడికి చేరుకున్న నూతనకాలువ గ్రామ సర్పంచ్ వెంకటమ్మ నాగేశ్వర చొరవ చేసుకుని రెండు రోజుల్లో దారికడ్డంగా ఉన్న కంచెను తొలగించి, దారి సమస్యకు పరిష్కారం చూపుతానని హామీ ఇవ్వడం జరిగిందని దళిత నాయకుడు ముల్లంగి చంద్రయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల దళిత నాయకులు పత్తిపాటి వెంకటేష్, అమృతపురి చంద్రయ్య, శేషాద్రి బాబు, అమృతపురి నాగేశ్వర, మాల ఐక్యవేదిక మండల నాయకులు రమణ, నూతన కాలువ ఎస్సి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## 20వ వార్షికోత్సవ సభల పోస్టర్ ఆవిష్కరణ

కమలాపురం మే 05 ప్రభాత వార్త



నగర పంచాయతీలో నిస్సీ ఆశీర్వాద పండుగలు 20వ వార్షికోత్సవ సభల సందర్భంగా నిర్వాహకుడు బ్రదర్ సునీల్ దత్ ఆధ్వర్యంలో పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిస్సి ఆశీర్వాద పండగల ఈ నెల 12 నుంచి 16వ తేదీ వరకు ఉంటాయని ప్రసంగీకులు పాస్టర్ దివ్య డేవిడ్ హైదరాబాద్, పాస్టర్ డాక్టర్ బి సుధీర్, కడప, పాస్టర్ డాక్టర్ ఐ శరత్ బాబు పుత్తూరు వారు విచ్చేసి దైవ సందేశాన్ని అందిస్తారని స్థలం నిస్సి ప్రేయర్ టవర్ వెనక గ్రౌండ్స్ లలో సభలో నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరూ పాల్గొని దైవాశీస్సులు పొందాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రభుదాసు, పాల్ కుమార్, రాజేష్, విజయ్, సామ్యూల్, విజయశేఖర్, సురేంద్ర పాల్, థామస్, డేవిడ్ రాజ్, రాజ్ కుమార్, సిస్టర్. హెప్సిబా, నిస్సి యూత్ తదితరులు పాల్గొన్నారు

## పుత్తాని పరామర్శించిన నాయకులు

కమలాపురం మే 05 ప్రభాతవార్త

టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నియోజకవర్గ ఇన్చార్జి పుత్తా నరసింహారెడ్డి ఇటీవల హైదరాబాదులోని స్టార్ హాస్పిటల్ నందు మోకాళ్ళకు శాస్త్ర చికిత్స చేయించుకొని హైదరాబాదులో చికిత్స పొందుతుండ విషయం తెలిసినదే ఈ సందర్భంగా కొండాయపల్లి టిడిపి యువ నాయకుడు మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు హైదరాబాద్ లో మోకాలు ఆపరేషన్ చేపించుకొని విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను పరామర్శించరు ఈ సందర్భంగా వారు ఆయన ఆరోగ్య విషయం అడిగి తెలుసుకున్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ పుత్త నరసింహారెడ్డి త్వరగా కోలుకొని తిరిగి రావాలని తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో ఉత్సాహ నింపాలని తెలిపారు అదేవిధంగా అనుదినము పార్టీ కార్యకర్తలకు ధైర్యాన్ని నింపుతూ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటున్నారు అన్నారు త్వరగా కోలుకొని పార్టీ కార్యక్రమంలో పాల్గొనే విధంగా ఆ దేవుని ప్రార్థిస్తున్నానని ఆయన తెలిపారు ఆయన వెంట టిడిపి నాయకులు పెద్ద చెప్పలి ఆర్ఎంపీ డాక్టర్ తిరుమలేష్, పెద్దచెప్పలి నాగరాజు, పుత్త రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పుత్తాను పరామర్శిస్తున్న టిడిపి నాయకులు

## వాల్మీకిబ్రోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

గాలివీడు, మే 5(ప్రభాతవార్త):



వాల్మీకి/బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని రాష్ట్ర వాల్మీకి యూత్ వింగ్ అధ్యక్షులు బండి వెంకట సాయి పరశురామ్ డిమాండ్ చేశారు. సోమవారం గాలివీడు మండలంలోని పక్కీరారెడ్డిగారిపల్లె, బురుజుపల్లె-2, గోరాన్‌చెరువు, గుండ్లచెరువు, తూముకుంట, ప్రకాష్‌నగర్‌కాలనీ గ్రామాల్లో ఆర్‌వీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బంగారు కృష్ణమూర్తి ఆదేశాల మేరకు పోస్ట్‌కార్డు ఉద్యమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019లో కర్నూలులో జరిగిన మహాసభలో వాల్మీకి/బోయలను ఎస్టీ జాబితాలోచేరుస్తామన్న ప్రధానమంత్రి నరేంద్రమోడీ హామీని నిలబెట్టుకోవాలన్నారు. ఆంధ్రప్రదేశ్ వాల్మీకి/బోయల విషయంలో రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 15, 341, 342, 29(డి)లు అమలుకావడం లేదని, రాజ్యాంగ ఉల్లంఘన జరిగిందని ప్రధాని చొరవతో తమ సమస్యను పరిష్కరించాలని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు బండి సాయినాథ్, ఆర్‌వీఎస్ఎస్ గాలివీడు యూత్ ప్రధాన కార్యదర్శి మండ్ల నరసింహులు, జనరల్‌సెక్రటరీ సాయి, ఆంజనేయులు, రెడ్డికిషోర్, బాలాజీ, పావని, రమాదేవి, లలిత, గీతాంజలి, హిమబిందు, భవానీ పాల్గొన్నారు.

## ఆర్టీసి కండెక్టర్లు, డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

### సబ్‌కలెక్టర్‌కు యూనియన్ నాయకులు వినతి

మదనపల్లె, మే 5 ప్రభాతవార్త :



నిరసన తెలుపుతున్న దృశ్యం

ఆర్టీసి సంస్థలో పనిచేస్తున్న కండెక్టర్లు, డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని సోమవారం సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్‌కు ఏపిపిటిడి నేషనల్ మజ్దూర్ యూనిటి అసోసియేషన్ నాయకులు విన్నవించారు. సబ్‌కలెక్టరేట్‌లో సమస్యలపై వారు నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా నేషనల్ మజ్దూర్ యూనిటి అసోసియేషన్ నాయకులు వినోద్ మాట్లాడుతూ సంస్థ విసి, ఎండి ఉద్యోగులకు పనిష్‌మెంటు విషయంలో ఇచ్చిఉన్న సర్క్యులర్‌లను మదనపల్లె డిపోలో కూడా అమలు చేయాలని తెలిపారు. చట్టప్రకారం ప్రయాణీకులు ఇచ్చిన డబ్బులకు కరెక్టు టికెట్టు తీసుకునే బాధ్యత ప్రయాణీకులపై అమలు జరిపే బాధ్యత చర్యలు తీసుకోవాలన్నారు. అనారోగ్యకారణంగా సిక్ అయిన సందర్భంలో సంస్థ కేంద్ర కార్యాలయం ఇచ్చిఉన్న సర్క్యులర్ నెంబర్ డిపోలు అమలు చేయాలని విన్నవించారు. గ్యారేజ్ సిబ్బంది సమస్యలను కూడా పరిష్కరించాలన్నారు. మహిళా కండెక్టర్లకు ప్రత్యేక సెలవులు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. డిపోలో రెస్టురూమ్స్, టాయిలెట్ సదుపాయాలు కల్పించాలన్నారు. రిటైర్డు అయిన సిబ్బందికి పెన్షన్, ఆరోగ్యశ్రీ, వృద్యాప్య పించన్లు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రమణారెడ్డి, శ్రీనివాసరావు, ఎంఎన్ రావు, రాజు, మునిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్‌మీడియట్ కోర్సులు ప్రారంభించాలి

### బివైఎస్ అధ్యక్షులు పునిత్

మదనపల్లె, మే 5 ప్రభాతవార్త :



సబ్‌కలెక్టర్‌కు విన్నవిస్తున్న దృశ్యం

బిటి కళాశాలలో గతంలో తొలగించిన ఇంటర్‌మీడియట్ కోర్సులు ఎయిడెడ్ పీజి కోర్సులను నూతన విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించాలని బివైఎస్ అధ్యక్షులు పునిత్ తెలిపారు. సోమవారం బిటి కాలేజ్‌ను యూనివర్సిటిగా కల్పించి తొలగించిన కోర్సులను మంజూరు చేయాలని సబ్‌కలెక్టర్‌కు విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చరిత్ర కలిగిన బిటి కళాశాలలో కొన్ని కోర్సులు లేనందున విద్యార్థులు ప్రైవేటు కళాశాలలనూ ఆశ్రయిస్తున్నారన్నారు. గతంలో ఉన్న ప్రైవేటు యాజమాన్యం ఇంటర్‌మీడియట్ కోర్సులను తొలగించడం జరిగిందని మళ్ళీ ఆ కోర్సులను మంజూరు చేయాలని కోరారు. అదే విధంగా కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులను నియమించాలన్నారు. గతంలో తొలగించిన కోర్సులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. బిటి కళాశాలను ప్రభుత్వ పరంచేస్తున్నట్లు జిఓను విడుదల చేశారే కాని ఇంతవరకు అమలు కాలేదన్నారు. బిటి కళాశాలలో అసంపూర్తిగా ఉన్న భవనాలను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిలానిబాష, హరిక్రిష్ణ, వినయ్, శశికుమార్, బ్రహ్మ, గౌతం, బాలక్రిష్ణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కుల ఉగ్రవాదాన్ని అంతం చేయాలి

### బాస్ జెండావిష్కరణలో శివప్రసాద్

మదనపల్లె, మే 5 ప్రభాతవార్త :



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

కుల ఉగ్రవాదాన్ని అంతం చేయాలని, దళితులకు భూమి, ఉద్యోగం, బ్యాంకు రుణాలు అందించాలని బాస్ వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్ డిమాండ్ చేశారు. రూరల్ మండలంలోని పనసమాకులపల్లె నందు బాస్ జెండావిష్కరణ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిధిగా విచ్చేసిన శివప్రసాద్ తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జెండావిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78ఏళ్ళు దాటిని ఇప్పటికి కులవివక్ష తొలిగిపోలేదన్నారు. కుల ఉగ్రవాదాన్ని అంతం చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయన్నారు. కొన్ని చోట్ల పాలకులే కుల ఉగ్రవాదులను తయారు చేస్తున్నారన్నారు. దళితుల అభివృద్ధికి రాజ్యాంగం అందుబాటులోకి తెచ్చిన సౌరబ్యాలను, ఆదితపత్య కులపాలకులు గాలికి వదిలివేశారన్నారు. వ్యవసాయం చేసే ప్రతి దళిత కుటుంబానికి భూమి పంచాలన్నారు. ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు. ఎస్సి, ఎస్‌టిలకు క్యారీలు, మద్యం దుకాణాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చాట్ల భయన్న, రాష్ట్ర నాయకులు నీరుగట్టురమణ, నక్కరాజు, పీర్‌బాషా, గిరిబాబు, గంగాధర్, రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు సరస్వతి ఆలయాలు

కురబలకోట, మే 5 ప్రభాతవార్త :

గ్రంథాలయాలు విజ్ఞానాన్ని అందించే దేవాలయాలని గ్రంథాలయ అధికారి చంద్రశేఖర్‌నాయ్ సోమవారం పేర్కొన్నారు. కురబలకోట శాఖ గ్రంథాలయంలో జరుగుతున్న గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా వాలంటీర్ శ్రీవల్లి స్పోకన్ ఇంగ్లీష్, పేపర్ క్రాఫ్ట్, గ్రామర్, డ్రాయింగ్ నేర్పించారు. జూన్ 6వరకు జరగే ఈ శిక్షణకు పిల్లలను పంపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.



గ్రందాలయాల్లో విద్యార్థులు

